# ప్రతిభ

## కె. విశ్వనాథ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం



★ సినిమా రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రముఖ తెలుగు దర్శకుడు కె. విశ్వనాథ్‌కు 2016 దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని 2017 ఏప్రిల్ 24 న ప్రకటించింది.

★ ప్రముఖ నటుడు కమల్ హాసన్, గాయకుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం, కన్నడ దర్శకుడు నాగాభరణ, దాదాసాహెబ్ ఫాల్కే గ్రహీతలు మనోజ్ కుమార్, ఆశా భోంస్లేల నేతృత్వంలో ఏర్పాటైన పురస్కార కమిటీ ఈయన్ని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

★ కాశీనాథుని విశ్వనాథ్ 1930 లో గుడివాడలో జన్మించారు. అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'ఆత్మగౌరవం' చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం వహించారు. తెలుగుతోపాటు తమిళ, హిందీ భాషల్లోనూ పలు చిత్రాలు రూపొందించారు.

★ 2017 మే 3 న దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో 64 వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోనే ప్రణబ్ ముఖర్జీ దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని కె. విశ్వనాథ్‌కు ప్రదానం చేశారు. స్వర్ణ కమలం, రూ.10 లక్షల నగదుతోపాటు శాలువాతో సత్కరించారు.

★ దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని స్వీకరించిన అనంతరం వేదికపై ప్రసంగించిన కె. విశ్వనాథ్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 1969 లో ఈ అవార్డు ఇవ్వడం మొదలుపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకూ ఏ పురస్కార గ్రహీతకూ ఈ అవకాశం దక్కలేదు.



✪ గుజరాత్ తొలి మహిళా డీజీపీగా గీతా జోహ్రీ 2017 ఏప్రిల్‌లో నియమితులయ్యారు.

★ 2004 నాటి ఇష్రత్ జహాన్ ఎదురు కాల్పుల కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న డీజీపీ పీపీ పాండే రాజీనామా చేయడంతో ఆ స్థానంలో ఈమె నియమితులయ్యారు.

# దేశంలో అత్యంత పొడవైన సొరంగమార్గం..?

## కరెంట్ అఫైర్స్



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

**1.** కింది ఎవరి సహస్రాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా 2017 మే 1 న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిల్లీలో తన అధికార నివాసంలో స్మారక తపాలా బిళ్లను విడుదల చేశారు?
ఎ) రామానుజాచార్య బి) శంకరాచార్య
సి) మధ్వాచార్య డి) నింబార్కుడు

**2.** వచ్చే అయిదేళ్లలో ప్రపంచంలోని అయిదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌కు స్థానం దక్కనుందని 2017 మేలో ఏ సంస్థ తన నివేదికలో స్పష్టం చేసింది? (తద్వారా జర్మనీ, బ్రిటన్‌లను భారత్ వెనక్కి నెడుతుంది. బ్రిటన్ అయితే తొలి అయిదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో స్థానం కోల్పోతుంది.)
ఎ) ప్రపంచ బ్యాంకు బి) ఐఎంఎఫ్
సి) ఐక్య రాజ్య సమితి డి) ఆసియా అభివృద్ధి బ్యాంకు

**3.** 2017 మేలో భారత్‌లో పర్యటించిన టర్కీ అధ్యక్షుడు ఎవరు? (ఈ సందర్భంగా టెలికాం రంగం సహా మూడు ఒప్పందాలపై రెండు దేశాలూ సంతకాలు చేశాయి. జామియా మిల్లియా ఇస్లామియా విశ్వవిద్యాలయం ఈయనకు గౌరవ డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీని ప్రదానం చేసింది.)
ఎ) రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ బి) నికోస్ అనస్తాషియేస్
సి) స్టీఫెన్ లోఫ్‌వెన్ డి) అలెగ్జాండర్ కదాకిన్

**4.** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) కార్యనిర్వాహణ అధికారి (ఈవో)గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (తితిదే ఈవోగా వ్యవహరించిన డి. సాంబశివరావును కీలకమైన వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, స్టాంపు శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు.)
ఎ) శ్యామ్ కుమార్ సిన్హా
బి) అనిల్ కుమార్ సింఘాల్
సి) అభయ్ త్రిపాఠి డి) శశాంక్ గోయల్

**5.** 'పీపుల్ అండ్ కరప్షన్: ఏసియా పసిఫిక్' పేరుతో ప్రముఖ సంస్థ 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్' రూపొందించిన జాబితా ప్రకారం ఆసియా- పసిఫిక్ ప్రాంతంలోని 16 దేశాల్లో దేనిలో అవినీతి అత్యంత ఎక్కువ అని తేలింది? (ఈ దేశంలో 69 శాతం మంది అవినీతి బాధితులని వెల్లడైంది. 65 శాతం బాధితులతో వియత్నాం రెండో స్థానంలో ఉంది. అవినీతి నిర్మూలనలో జపాన్ ముందుంది. జపాన్‌లో అవినీతి కేవలం 0.2 శాతంగా ఉంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ఛైర్మన్ జోస్ కార్లోజ్ ఉగాజ్.)
ఎ) పాకిస్థాన్ బి) చైనా సి) మలేషియా డి) భారత్

**6.** ఉస్మానియా విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలను ఓయూ ప్రాంగణంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఎప్పుడు ప్రారంభించారు? ('వందేళ్ల ఉస్మానియా' పేరిట తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో రూపొందించిన ప్రత్యేక సంచికలను ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ ఆవిష్కరించారు.)
ఎ) 2017 ఏప్రిల్ 22 బి) 2017 ఏప్రిల్ 24
సి) 2017 ఏప్రిల్ 26 డి) 2017 ఏప్రిల్ 28

**7.** కుష్ఠు, బోదకాలు, కాలా అజార్ లాంటి ఉష్ణమండల జబ్బులను ఎప్పటికి నిర్మూలించాలని భారత్‌తోపాటు ఆగ్నేయాసియా ప్రాంత దేశాలు ఇటీవల ప్రతిజ్ఞ చేశాయి? (ఈమేరకు ఇండోనేషియాలోని జకార్తాలో 2017 ఏప్రిల్‌లో జరిగిన అత్యున్నత సమావేశంలో కార్యాచరణ తీర్మానాన్ని ఈ దేశాలు ఆమోదించాయి. నిర్లక్ష్యానికి గురైన ఉష్ణమండల జబ్బుల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఆరు ప్రాంతాల్లో ఆగ్నేయాసియా ప్రాంతం రెండో స్థానంలో ఉండటం గమనార్హం. బోదకాలు సమస్య ఆగ్నేయాసియాలోనే చాలా ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 74% కొత్త కుష్ఠు కేసులు, 42% కాలా అజార్ కేసులు కూడా ఇక్కడే నమోదు అవుతున్నాయి. బ్యాక్టీరియా మూలంగా తలెత్తే యాస్ ఇన్‌ఫెక్షన్‌ను గత ఏడాదే భారత్ నిర్మూలించిందని డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడించింది.)
ఎ) 2020 బి) 2022 సి) 2025 డి) 2030

**8.** స్థిరాస్తి (నియంత్రణ, అభివృద్ధి) చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది? (రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్-RERA గా వ్యవహరించే 92 సెక్షన్లు ఉన్న ఈ చట్టం గృహ కొనుగోలుదారుల హక్కులకు భద్రత కల్పిస్తుంది.)
ఎ) 2017 ఫిబ్రవరి 1 బి) 2017 మార్చి 1
సి) 2017 ఏప్రిల్ 1 డి) 2017 మే 1

**9.** రూ.9 వేల కోట్ల ఖర్చుతో కశ్మీర్ రాజధానుల మధ్య ఎన్ని కిలోమీటర్ల మేర నిర్మించిన, దేశంలోనే అతి పొడవైన సొరంగ మార్గాన్ని 2017 ఏప్రిల్ 2 న ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు? (జమ్మూ-శ్రీనగర్‌ల మధ్య నిర్మించిన ఈ సొరంగ మార్గం వల్ల రెండు ప్రాంతాల మధ్య దూరం 31 కి.మీ. తగ్గిపోనుంది. జాతీయ రహదారి-44 చెంబనీ చెనాని-నాష్రీ మధ్య మంచు చరియలు విరిగిపడే ప్రమాదం లేని మార్గంలో దీన్ని నిర్మించారు.)
ఎ) 9 కి.మీ. బి) 19 కి.మీ.
సి) 29 కి.మీ. డి) 39 కి.మీ.

**10.** దేశంలోనే తొలి లింగమార్పిడి (ట్రాన్స్‌జెండర్) సబ్ ఇన్‌స్పెక్టర్‌గా 2017 ఏప్రిల్‌లో ఏ రాష్ట్రంలో ప్రితికా యాషిని బాధ్యతలు చేపట్టారు?
ఎ) కర్ణాటక బి) కేరళ
సి) తమిళనాడు డి) ఉత్తర్ ప్రదేశ్



**11.** 2017 ఏప్రిల్‌లో అంతర్జాతీయ ఆయుర్వేద సదస్సును ఎక్కడ నిర్వహించారు? (పెద్ద పెద్ద అనారోగ్యాలకు పురాతన భారతీయ వైద్యమైన ఆయుర్వేదం చక్కటి పరిష్కారం అని సదస్సుకు హాజరైన అంతర్జాతీయ పరిశోధకులు పేర్కొన్నారు.)
ఎ) న్యూయార్క్ బి) జెనీవా సి) లండన్ డి) బీజింగ్

**12.** అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణారావు 2017 ఏప్రిల్‌లో నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో ఎంత కాలంపాటు ఉంటారు? (దేశంలోని అన్ని రవాణా సంస్థలు ఇందులో ప్రాతినిధ్యం కలిగి ఉంటాయి.)
ఎ) ఏడాది బి) రెండేళ్లు సి) మూడేళ్లు డి) నాలుగేళ్లు

**13.** 2017 ఏప్రిల్‌లో ఏ దేశం తమ పార్లమెంటు ప్రాంగణంలోనే యోగా క్లబ్‌ను ప్రారంభించింది? (తొలిరోజే వంద మందికి పైగా ఎంపీలు ఈ క్లబ్‌లో సభ్యత్వాన్ని స్వీకరించారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.)
ఎ) చైనా బి) జపాన్ సి) బ్రిటన్ డి) అమెరికా

**14.** 2017-18 ఆర్థిక సంవత్సరానికి నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు? (వైస్ ఛైర్మన్‌గా విప్రో ప్రేమ్‌జీ కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ ఎంపికయ్యారు.)
ఎ) జార్జి అబ్రహాం బి) రోనీ స్క్రూవాలా
సి) రమణ్ రాయ్ డి) రిషబ్ పంత్

**15.** భారత్‌కు అధునాతన క్షిపణి రక్షణ వ్యవస్థల సరఫరాకు ఉద్దేశించిన దాదాపు రూ.12,862 కోట్ల విలువైన భారీ ఒప్పందంపై ఇటీవల ఏ దేశం సంతకం చేసింది? (ఈ ఒప్పందం ప్రకారం ఆ దేశ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలు ఐఏఐ, రఫేల్ భారత్‌కు రక్షణ సామగ్రిని అందించనున్నాయి. ఉపరితలం నుంచి గగనతలంలోకి 70 కి.మీ. పరిధిలో లక్ష్యాలను ఛేదించే క్షిపణి వ్యవస్థ- ఎంఆర్ఎస్ఏఎంలను భారత్‌కు అందిస్తారు. గత నవంబరులో భారత పర్యటన సందర్భంగా ఈ రక్షణ ఒప్పందంపై ఆ దేశాధ్యక్షుడు రువెన్ రివ్లిన్ మన నాయకులతో చర్చించారు. 2017 ఫిబ్రవరిలో ఆ దేశ మంత్రివర్గం ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. జులై ప్రథమార్ధంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ పర్యటన చేపట్టనున్న నేపథ్యంలో ఇప్పుడు ఒప్పందంపై సంతకాలు జరిగాయి.)
ఎ) ఇండోనేషియా బి) జర్మనీ
సి) ఆస్ట్రేలియా డి) ఇజ్రాయెల్

**16.** 2017 మే 3 న దిల్లీలో ప్రదానం చేసిన 64 వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో 'ఉత్తమ చిత్రం' అవార్డు అందుకున్నది ఏది? (ఈ పురస్కారాల్లో తెలుగు సినిమా 'శతమానం భవతి' ఉత్తమ ప్రజాదరణ పొందిన సమగ్ర వినోదాత్మక చిత్రంగా నిలిచింది. 'జనతా గ్యారేజ్' చిత్రానికి జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా రాజు సుందరం పురస్కారం పొందారు. 'పెళ్లి చూపులు' ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. ఇదే సినిమాకు దర్శకుడు తరుణ్ భాస్కర్ జాతీయ ఉత్తమ మాటల రచయితగా అవార్డు స్వీకరించారు. ఉత్తమ నటుడిగా అక్షయ్ కుమార్, ఉత్తమ నటిగా సురభి సి.ఎం., ఉత్తమ దర్శకుడిగా రాజేష్ మపుస్కర్ పురస్కారాలు పొందారు).
ఎ) కాసవ్ బి) రుస్తుమ్
సి) వెంటిలేటర్ డి) దంగల్

**17.** మానసిక రోగుల ఆత్మహత్య యత్నాన్ని శిక్షార్హమైన నేర పరిధి నుంచి తప్పించే మానసిక ఆరోగ్య రక్షణ చట్టం-2017 కు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఎప్పుడు ఆమోదం తెలిపారు? (మానసిక రోగులకు మత్తు ఇవ్వకుండా నేరుగా కరెంట్ షాక్ ఇచ్చే చికిత్సా విధానాన్నీ, వీరికి సంకెళ్లు వేసే పద్ధతులనూ ఈ చట్టం నిరోధిస్తుంది. తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్యా యత్నం చేసినవారికి సరైన చికిత్స, సంరక్షణ, పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుంది. బీమా సదుపాయం పొందడానికీ ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది.)
ఎ) 2017 జనవరి 9 బి) 2017 ఫిబ్రవరి 9
సి) 2017 మార్చి 9 డి) 2017 ఏప్రిల్ 9

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-ఎ | 5-డి | 9-ఎ | 13-బి | 17-డి. |
| 2-బి | 6-సి | 10-సి | 14-సి | |
| 3-ఎ | 7-ఎ | 11-సి | 15-డి | |
| 4-బి | 8-డి | 12-బి | 16-ఎ | |

## ఐపీఎల్-2017 విజేత ముంబయి ఇండియన్స్



★ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ జట్టు నిలిచింది. 2017 మే 21 న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో ఒక్క పరుగు తేడాతో ముంబయి రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది.

★ దీంతో మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి ఇండియన్స్ ఘనత సాధించింది. ఈ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ.

★ విజేతకు రూ.15 కోట్లు, రన్నరప్‌కు రూ.10 కోట్లు ప్రైజ్ మనీ లభించింది.

★ ఐపీఎల్-2017 లో అత్యధిక పరుగులు (641) చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఆరెంజ్ క్యాప్‌నూ, అత్యధిక వికెట్లు (26) తీసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు భువనేశ్వర్ కుమార్ పర్పుల్ క్యాప్‌నూ అందుకున్నారు.

★ ఫెయిర్ ప్లే అవార్డును గుజరాత్ లయన్స్ జట్టు గెలుచుకుంది. ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డును గుజరాత్ లయన్స్ జట్టు క్రీడాకారుడు బసిల్ థంపి గెలుచుకున్నాడు.

## ఉద్యోగాలు

### ఏఎన్ఎంలు

రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, సపోర్టింగ్ స్టాఫ్ తదితర పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనుంది.

**ఖాళీల వివరాలు:**
★ మెడికల్ ఆఫీసర్స్ (ఫుల్ టైమ్): 15
★ మెడికల్ ఆఫీసర్స్ (పార్ట్ టైమ్): 15
★ స్టాఫ్ నర్స్: 30
★ ఫార్మసిస్ట్: 15
★ ల్యాబ్ టెక్నీషియన్ (గ్రేడ్-2): 15
★ అకౌంటెంట్: 15
★ ఏఎన్ఎం: 75
★ సపోర్టింగ్ స్టాఫ్: 45
★ అర్హతలు, వయసు, ఎంపిక మొదలైన వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు
★ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
★ చివరి తేది: *15 జూన్*
★ వెబ్‌సైట్:
www.rangareddy.telangana.gov.in